DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, అక్టోబర్ 30 2025

## కాంగ్రెస్ ఆశలు చూపే పార్టీ...
# బీఆర్ఎస్‌నే ప్రజల ఆశ

- రాష్ట్రంలో అప్పులు చేసి ఢిల్లీకే మూటలు మోస్తున్నారు!
- మంత్రి హోదాలో ఉన్నా ప్రజలకు చేయూత ఇవ్వని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పై విమర్శలు
- 24 నెలల్లో ప్రజల అవసరాలు తీర్చలేదని కాంగ్రెస్‌పై ప్రజల్లో విరక్తి
- మన ఊరు... మన పార్టీ... మన బీఆర్ఎస్
- పుట్ట మధూకర్ పిలుపు



3 లో




## ప్రైవేట్ సిపాయిల
# పరిస్థితి ఏంటి.?
### ఎండకు ఎండతూ.. వానకి తడుస్తూ

మణుగూరు, అక్టోబర్ 29, డిడి9 వార్త

రక్షణే మొదలు, రక్షణే ఎల్లప్పుడూ, రక్షణే చివరి వరకు అనే సింగరేణి సిద్ధాంతాలు.. కాగితాలకే పరిమితం అవుతున్నాయా.! లేక నిట్ ఆర్డర్స్ ను పాటించడంలో రక్షణ సూత్రాలు అమలు పరచడంలో సింగరేణి అధికారులు విఫలమవుతున్నారా.? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రతి ఏటా ఎంతోమంది కార్మికులు, ఔట్సోర్సింగ్ సిబ్బంది ప్రమాదాలకు గురి అవుతున్న రక్షణ సూత్రాలు చెల్లుచీటీలాగానే మారుతున్నాయి. సింగరేణి కార్మికులకు ఉంటున్న సేఫ్టీ ఔట్సోర్సింగ్ సిబ్బందికి లేకపోవడానికి గల కారణాలు ఏవనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. లక్షల్లో జీతాలు తీసుకునే కార్మికులకు, జరగని ప్రమాదాలు ప్రైవేట్ కార్మికులకే జరగడం పట్ల అంతర్యం ఏమిటనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. డ్యూటీ కి వెళ్తే తిరిగి వచ్చేదాకా గనుల్లో పనిచేసే ప్రైవేటు కార్మికులు తిరిగి క్షేమంగా ఇంటికి వస్తారా అనే అభద్రతాభావం కార్మికుల కుటుంబాలను తలచి వేస్తుంది.

- అర్ధరాత్రిలో ఒంటరి పహారా
- 23 ఏండ్లు గడుస్తున్న షెల్టర్ కల్పించని దుస్థితి
- విష కీటకాల బారిన పడుతున్న సెక్యూరిటీ గార్డులు
- నిట్ ఆర్డర్స్ ను అనుసరిస్తున్నారా.! కాలరాస్తున్నారా..?
- చాలీచాలని జీతాలతో దుర్భర పరిస్థితి
- పాముకాటకు బలై ప్రాణాలు దక్కించుకున్న వైనం
- సింగరేణి ప్రైవేట్ సిబ్బంది పై సి అండ్ ఎండి దృష్టి సారించాలి

2 లో

# ఎల్ఐసీకి రూ. 10 లక్షల టోకరా

- నకిలీ ధ్రువపత్రాలతో మోసం!
- భద్రాచలంలో నలుగురు అరెస్ట్
- ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ వెల్లడి
- ముగ్గురు కీలక నిందితులతో పాటు ఎల్ఐసీ ఏజెంట్ అరెస్ట్




8 లో

## దమ్.. మారో.. టీం..కు
# దడ పుట్టిస్తున్న ఖాకీలు

- పెద్దల్లు.. .కంజ్యుమర్లపై నిరంతర నిఘా
- కౌన్సిలింగ్ లు కేసులతో గంజాకు అడ్డుకట్ట



5 లో

# అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

- నాణ్యతతో కూడిన పనులు చేపట్టి పూర్తి చేయాలి.
- పనులను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస రాజు రిటైర్డ్ ఐఏఎస్



4 లో




# ప్రైవేట్ సిపాయిల పరిస్థితి ఏంటి.?

## ఎండకు ఎండతూ.. వానకి తడుస్తూ

**మంగళవారం రాత్రి అడవిలో ఒంటరిగా పహారా కాస్తున్న మణుగూరు సింగరేణి మురళి మాన్ పవర్ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ పాము కాటుకు గురై కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బయటపడ్డ సందర్భం మిగతా సెక్యూరిటీ గార్డులను ఆందోళనకు గురిచేస్తుంది. నైట్ డ్యూటీలు చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని తిరిగి ఇంటికి వెళ్తామా అనే పరిస్థితులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్న సందర్భాలు ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారాయి.**

**మణుగూరు, అక్టోబర్ 29, డిడి9 వార్త**

సింగరేణి ఉపరితల గనుల ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల దుస్థితి ఆందోళన కలిగిస్తోంది. రాత్రింబవళ్ళూ ఒంటరిగా పహారాలు కాస్తూ, ఎండకు ఎండతూ.. వానలో తడుస్తూ సేవలందిస్తున్నా వారికి తగిన రక్షణా వసతులు లేకుండా పోయాయి. ఏళ్ల తరబడి విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ, ఇప్పటికీ చాలామంది గార్డులు పనిచేసే ప్రదేశాలలో షెల్టర్, రెస్ట్‌రూమ్, మంచినీటి వంటి కనీస సదుపాయాలూ అందుబాటులో లేవు. పాములు, విష కీటకాలు దాడి చేసే ప్రాంతాల్లో పనిచేస్తూ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వర్తిస్తున్నారు. మంగళవారం శ్రీనివాస్ అనే సెక్యూరిటీ గార్డు పాముకాటకు గురై ప్రాణాపాయం నుంచి బయటపడిన ఘటన పెద్ద చర్చకు దారి తీసింది. ఇదే సమయంలో, రక్షణ సూత్రాలను పాటిస్తున్నారా లేకపోతే కాగితం మీదే ఉన్నాయా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రోజురోజుకీ పెరుగుతున్న ప్రమాదాలు, తక్కువ జీతాలు, పని ఒత్తిడి ఈ సమస్తం కలిపి ప్రైవేట్ సిబ్బందిని ఆందోళనకు గురిచేస్తోంది. ప్రతి నెల కష్టపడి కాసింత జీతం పొందుతూ కుటుంబాలను పోషిస్తున్న ఈ ప్రైవేటు సిపాయిల జీవితం దుర్భరంగా మారింది. కనీస భద్రతా ప్రమాణాలు, హెల్త్ ఇన్సూరెన్స్, రాత్రి పహారా సమయంలో లైటింగ్ వంటి సౌకర్యాలు లేకపోవడం తీవ్ర నిర్లక్ష్యాన్ని సూచిస్తోంది. సింగరేణి ప్రాజెక్టుల్లో ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై సి అండ్ ఎండి విభాగం తక్షణ చర్యలు తీసుకోవాలని, గార్డుల జీవన పరిస్థితులపై పర్యవేక్షణ జరపాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

### 23 ఏళ్లుగా ప్రైవేట్ సెక్యూరిటీ సేవలు మరువలేనివి..

గత 23 ఏళ్ల క్రితం సింగరేణి కార్మికుల నిరుద్యోగ యువకులకు, పరిసర ప్రాంత నిరుద్యోగులను ఏకీకృతం చేస్తూ 2002 సంవత్సరంలో సింగరేణి సేవా సమితి ద్వారా కొందరు యువకులను సేవా కార్యక్రమాల్లో భాగం చేసి మెడికల్ క్యాంప్ అక్షరాస్యత లేని వాళ్లకు చదువు నేర్పడం వంటి ఉచిత సేవలు అందించారు. అనంతరం అప్పటి సీజీఎం దత్తాత్రేయులు, కొందరు సేవా సమితి సభ్యులు కలిసి 2004 సంవత్సరంలో నలుగురు వ్యక్తులకు ప్రైవేట్ సెక్యూరిటీ విభాగంలో 60 రూపాయల చొప్పున మాస్టర్ కల్పించి ఉపాధి అవకాశాలు ఇచ్చారు. అలా మొదలైన ప్రైవేట్ సెక్యూరిటీ విభాగం ఎంతోమంది కుటుంబాలకు ఆసరాగా నిలిచింది. అనంతరం విశ్వాస్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఏర్పార్టు చేసి 94/2004, రిజిస్ట్రేషన్ ద్వారా ఎంతో మంది నిరుద్యోగులకు ప్రవేట్ సెక్యూరిటీ లో అవకాశాలు దక్కాయి. అంతా బాగున్న సమయంలో కొన్ని రాజకీయ శక్తులు సెక్యూరిటీలో తల దూర్చి రెచ్చగొట్టడంతో 2013 నందు సింగరేణి యాజమాన్యం పర్మినెంట్ చేయాలని న్యాయస్థానం నందు కేసు వేయగా యజమాన్యం ఆ విషయాన్ని సీరియస్ గా తీసుకొని శ్రీ రేణుక పవర్ సప్లై కి టెండర్ ప్రక్రియలో అవకాశం కల్పించింది. అలా మళ్లీ ప్రైవేట్ సెక్యూరిటీ విభాగం మరొక చేతిలోకి వెళ్లిపోయింది. ఆ తర్వాత తెలంగాణ ఉద్యమంలో విశ్వాస్ సెక్యూరిటీ ఫోర్స్ అంతా కలిసి ధర్నాలు, రాస్తారోకోలు, నిరాహార దీక్షలు చేసి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయితే పర్మినెంట్ చేస్తారని నమ్మకంతో ఉండగా ఆ చిన్న ఆశ కూడా వారి నుండి గల్లంతయింది. నాటి నుండి నేటి వరకు వారి బతుకు భరోసా కు భద్రత లేకుండా పోయింది. ప్రస్తుతం కాంట్రాక్టర్ గాని, యజమాన్యంగానే అడవిలో డ్యూటీలు చేసే వారికి కనీస సౌకర్యాలను అందించడంలో విఫలమైంది. 23 ఏళ్లు గడుస్తున్న ఇంతవరకు వారి ఉద్యోగాలకు, ప్రాణాలకు భద్రతా లేకుండా పోవడం చాలా దారుణమని ప్రజా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. సింగరేణి ఉపరితల ప్రదేశాల్లో ఆస్తులను పరిరక్షించుకుంటూ వారు నిర్వహిస్తున్న విధులు బార్డర్లో సిపాయిని తలపిస్తాయి. అలాంటి వారికి కనీస సౌకర్యాలు అయినా మొబైల్ షెల్టర్స్, మంచినీటి సౌకర్యం లేకపోవడం సింగరేణి రక్షణ సూత్రాలను మరోసారి ప్రశ్నించేలా చేస్తుంది.





# సమాన పనికి – సమాన వేతనం ఇవ్వాలి!!

- కదం తొక్కిన ఆర్.ఎఫ్.సి.ఎల్ కాంట్రాక్టు కార్మికులు
- బోనస్‌లు, అలవెన్సులు ఇవ్వాలని అంబటి నరేష్ డిమాండ్



**పెద్దపల్లి, అక్టోబర్ 29 (డీడీ9 వార్త):**

రామగుండం ఎరువుల కర్మాగారంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం బుధవారం ప్లాంట్ గేట్ ఎదుట ప్లకార్డులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మిక నాయకుడు అంబటి నరేష్ మాట్లాడుతూ... కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కార్మికులకు అలవెన్సులు, బోనస్‌లు తక్షణమే మంజూరు చేయాలని కోరారు.

అలాగే ప్లాంట్ లో పని చేసే సమయంలో కార్మికులు ఉపయోగించే సెల్‌ఫోన్లు, బైకులు అనుమతించకపోవడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. పని స్థలాల వద్దకు సెల్‌ఫోన్లు, బైకులు అనుమతించాలని ఆయన డిమాండ్ చేశారు.

కార్మికుల న్యాయమైన డిమాండ్లను నిర్వాహకులు గమనించి తక్షణమే పరిష్కరించాలని కార్మిక నాయకులు హితవు పలికారు. సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



# కాంగ్రెస్ ఆశలు చూపే పార్టీ... బీఆర్ఎస్‌నే ప్రజల ఆశ!" – పుట్ట మధూకర్

- రాష్ట్రంలో అప్పులు చేసి ఢిల్లీకే మూటలు మోస్తున్నారు!
- మంత్రి హోదాలో ఉన్నా ప్రజలకు చేయూత ఇవ్వని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పై విమర్శలు
- 24 నెలల్లో ప్రజల అవసరాలు తీర్చలేదని కాంగ్రెస్‌పై ప్రజల్లో విరక్తి
- మన ఊరు... మన పార్టీ... మన బీఆర్ఎస్ – పుట్ట మధూకర్ పిలుపు

**పెద్దపల్లి, అక్టోబర్ 29 (డీడీ9 వార్త):**

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలకులు ప్రజలకు హామీలు, ఆశలు మాత్రమే చూపుతున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రంగా విమర్శించారు. మంథని పట్టణంలోని రాజగృహాలో బుధవారం జరిగిన సమావేశంలో మల్హర్ మండలం అన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసర్ల రాజయ్య, మాజీ సైనికుడు భనోత్ రాజు కుమార్ (డిల్లీ రాజు) తో పాటు వందమంది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పుట్ట మధూకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**పుట్ట మధూకర్ మాట్లాడుతూ ...**

కాంగ్రెస్ ప్రభుత్వం 24 నెలల్లో ప్రజల అవసరాలు తీర్చలేకపోయింది. అప్పులు చేసి ఢిల్లీకి డబ్బులు మోస్తున్నారు. ప్రజలకు మాత్రం హామీలు, ఫోటోలు మాత్రమే అందుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు లు కనబడడమే లేదు. కనీస సౌకర్యాలు, పింఛన్లు, రైతు బీమా, బోనస్ - అన్నీ మాటలకే పరిమితం అయ్యాయి అని విమర్శించారు. మంత్రి హోదాలో ఉన్న శ్రీధర్‌బాబు సొంత ఊరిలో నలుగురికి కూడా చేయూత ఇవ్వలేకపోయారు. 40 ఏళ్లుగా ఒకే కుటుంబానికి అధికారం ఇచ్చినా ప్రజల బాగోగుల గురించి ఆలోచించలేదు అని మధూకర్ ఎద్దేవా చేశారు. తదుపరి మాట్లాడుతూ... గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలే తిరగలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజలు ఇప్పుడు చైతన్యవంతులయ్యారు. మన ఊరు, మన రాష్ట్ర పార్టీ అంటే బీఆర్ఎస్‌నే. గతంలో అధికార పార్టీ వదిలి బీఆర్ఎస్‌లో చేరిన వాళ్లు చరిత్రలో నిలిచిపోయారు. కష్టకాలంలో పార్టీతో నిలబడిన వారినే ప్రజలు గుర్తుంచుకుంటారు అని తెలిపారు.



ధన్వాడ గ్రామంలో ఇప్పటి వరకు ఒక్క ఇందిరమ్మ ఇల్లు పూర్తి కాలేదని, గత ప్రభుత్వం నడిపిన గురుకుల పాఠశాలలు ఈ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆకలి తీరే వరకు నా పోరాటం ఆగదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చైతన్యం వచ్చే వరకు పోరాడుతూనే ఉంటాను అని పుట్ట మధూకర్ స్పష్టం చేశారు.




# రోడ్లపై పశువులను తిరగనివ్వొద్దు

- రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ హెచ్చరిక

**పెద్దపల్లి, అక్టోబర్ 29 (డీడీ9 వార్త):**

యజమానులు తమ పశువులను రోడ్లపై సంచరించనివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రామగుండం నగరపాలక సంస్థ అధికారులు సూచించారు. గత సెప్టెంబర్ 23వ తేదీ నుంచి రోడ్లపై సంచరిస్తున్న గోవులను మున్సిపల్ సంస్థ ఆధ్వర్యంలో సంజయ్ గాంధీ నగర్‌లో ఏర్పాటు చేసిన గోశాలకు తరలించి సంరక్షణ చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటివరకు 77 పశువులను గోశాలకు తరలించగా, వాటిలో 31 పశువులను యజమానులు జరిమానా చెల్లించి విడిపించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇకపై గోశాల నుండి పశువులను తీసుకెళ్లాలనుకునే యజమానులు రూ.10,000 జరిమానాతో పాటు రోజుకు రూ.250 చొప్పున నిర్వహణ రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఇప్పటివరకు రోడ్లపై తిరుగుతున్న గోవులను మాత్రమే గోశాలకు తరలించగా, ఇకముందు గేదెలను కూడా రోడ్లపై సంచరిస్తే గోశాలకు తరలించి ఉంచుతామని అధికారులు హెచ్చరించారు. యజమానులు తమ పశువులు రోడ్లపై తిరగకుండా ముందుగానే తగు చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) మరియు రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జే.అరుణశ్రీ విజ్ఞప్తి చేశారు.

# బాయిలర్ పేలుడు – కార్మికుల ప్రాణాలకు ముప్పు!

- సమగ్ర విచారణ జరపాలని ఏఐటీయూసీ డిమాండ్



**పెద్దపల్లి, అక్టోబర్ 29 (డీడీ9 వార్త):**

సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని కనక దుర్గ రైస్ మిల్లులో బాయిలర్ పేలుడు కారణంగా తీవ్రంగా గాయపడిన కార్మికులు రాయలింగు, కుమార్‌లకు తక్షణం కార్పొరేట్ వైద్యం అందించాలి అని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యం చేసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

**కడారి సునీల్ మాట్లాడుతూ...**

చాలా రైస్ మిల్లులు వాలిడిటీ లైసెన్స్ లేకుండా, పురాతన బాయిలర్లు ఉపయోగిస్తున్నాయి. ఆరు నెలలకు ఒకసారి బాయిలర్ ఇన్స్పెక్టర్ ద్వారా చెకప్ చేయించకపోవడం వలన ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎలక్ట్రికల్, టెక్నికల్ లోపాలు ఉన్న బాయిలర్లను వెంటనే మార్చివేయాలని, అవసరమైతే కొత్త యంత్రాలను అమర్చాలని సూచించారు. రైస్ మిల్ యాజమాన్యాలు పూర్తి ఇన్సూరెన్స్ ఉన్నప్పటికీ, "కార్మికుల ప్రాణాలకు గ్యారెంటీ ఎవరు ఇస్తారు?" అని ప్రశ్నిస్తూ, కార్మికుల భద్రతపై అధికారులు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

బాయిలర్ పేలుడు సంఘటనలపై బాయిలర్ ఇన్స్పెక్టర్ చే పూర్తి విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కడారి సునీల్ విజ్ఞప్తి చేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష



- **రెండోసారి పట్టుబడటంతో 3 రోజుల జైలు – ముగ్గురికి రూ.6 వేల జరిమానా విధించిన కోర్టు**

**పెద్దపల్లి, అక్టోబర్ 29 (డీడీ9 వార్త):**

రామగుండం ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలలో ఒక వ్యక్తి 3 రోజుల జైలు శిక్షను ఎదుర్కొన్నాడు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన నలుగురు వ్యక్తులను గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్‌దుర్వ ముందు హాజరుపరచగా, వారిలో ముగ్గురికి రూ.6,000 చొప్పున జరిమానా విధించగా, మరో వ్యక్తి రెండవసారి పట్టుబడినందుకు 3 రోజుల జైలు శిక్ష విధించారు. జైలు శిక్ష విధించబడిన వ్యక్తి మెకానిక్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ఆయన్ని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.

# ఉద్యోగం కాదు – ఉపాధి సృష్టించుకోండి!

- **ఎన్టిపిసి సిఎస్ఆర్-సిడి అండ్ దీప్తి మహిళా సమితి చేత గ్రామీణ మహిళలకు స్వావలంబన దిశగా ఉచిత శిక్షణ**

**పెద్దపల్లి, అక్టోబర్ 29 (డీడీ9 వార్త):**






ఎన్టిపిసి సిఎస్ఆర్‌సిడి విభాగం ఆధ్వర్యంలో, దీప్తి మహిళా సమితి సమన్వయంతో ఎన్ టి పి సి పరిసర గ్రామాల మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడనుంది. ఈ శిక్షణ కార్యక్రమం ఓకేషనల్ ట్రైనింగ్ సెంటర్, సాయి సేవ సమితి వద్ద మూడు నెలలపాటు కొనసాగనుంది. కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళల్లో నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు పెంపు లక్ష్యంగా పెట్టుకున్నారు. శిక్షణలో పాల్గొనదలచిన ఆసక్తి గల మహిళలు ఆధార్ కార్డు జిరాక్స్ మరియు పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో రిజిస్ట్రేషన్ చేయవచ్చు.

**శిక్షణ వివరాలు**

శిక్షణ 3 నెలలు ఇవ్వబడును.

అర్హత: 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల మహిళలు

దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి తేదీ: 07112025, 50 మంది మహిళలకు మాత్రమే (లిమిటెడ్ సీట్స్)

రిజిస్ట్రేషన్ మరియు వివరాల కోసం...

జి. కార్తీక్ - 8106044670

చిలుముల శంకర్ - 9794180335

సంప్రదించాలని కోరారు.

ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళలు కుట్టు నైపుణ్యం అభివృద్ధి చేసుకుని, భవిష్యత్తులో స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.



# మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- **నాణ్యతతో కూడిన పనులు చేపట్టి పూర్తి చేయాలి.**
- **పనులను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస రాజు రిటైర్డ్ ఐఏఎస్**

**మంగపేట, అక్టోబర్ 29డీడీ వార్త**

వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరుగనున్న మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన, నాణ్యతతో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్. శ్రీనివాస రాజు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఆర్ అండ్ బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ తో కలిసి ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్. శ్రీనివాస రాజు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రాంగణం పనులు, పలు చోట్ల చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. గుత్తేదారులు సమయానికి అన్ని పనులను పూర్తి చేయాలని, ఆయా పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యత లోపించకుండా జాగ్రత్త పడాలని సూచించారు. మేడారం అమ్మ వాళ్ళని దర్శించుకోవడానికి వస్తున్న భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పనులు చేపట్టాలని, ప్రస్తుతం చేస్తున్న పనులు శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఆర్ ఆండ్ బి, పి ఆర్, ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# రైతులను ముంచుతున్న మొంథా తుఫాన్..

- **జిల్లా వ్యాప్తంగా ఈదురు గాలులతో వర్షం..**
- **చల్లటి గాలులతో వణికిపోతున్న ప్రజలు..**
- **రహదారులపై నేలకొరిగిన వృక్షాలు..**
- **భద్రాచలం నుండి మారేడుమిల్లి రాకపోకలు బంద్.. పలుచోట్ల విద్యుత్ అంతరాయం..**
- **అధికారుల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు..**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, అక్టోబర్ 29, డిడి9 వార్త**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావం చూపుతుంది. బుధవారం ఉదయం నుండి వీచిన బలమైన ఈదురుగాలులు ప్రజలను తీవ్రంగా ఆందోళనకు గురి చేశాయి. ఆకస్మికంగా మారిన వాతావరణ పరిస్థితులతో చల్లని గాలులు, చిరుజల్లులు చోటుచేసుకున్నాయి. పలు ప్రాంతాల్లో వృక్షాలు నేలకొరిగి రహదారులపై పడిపోయాయి. గాలివాన తీవ్రతతో కొన్నిచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అధికారులు అప్రమత్తమై విద్యుత్ శాఖ, మున్సిపల్ సిబ్బందిని తుఫాను కారణంగా వారి పనుల్లో నిమగ్నమై ఉన్నారు. రహదారులపై పడిన చెట్లను తొలగించే పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. మణుగూరు, కేతేపల్లి, చెన్నూరు, కొత్తగూడెం పట్టణ పరిసర ప్రాంతాల్లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా నమోదైంది. చల్లని గాలులతో వణికిపోతున్న ప్రజలు ఇళ్లలోనే తలదాచుకున్నారు. వాతావరణ శాఖ మరికొన్ని గంటలపాటు ఈదురు గాలులు, తేలికపాటి వర్షాలు కొనసాగే అవకాశం ఉందని హెచ్చరించింది. అంతేగాక గోదావరి ఉపనదులకు వరద నీరు చేరుకొని ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అధికారులు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరం లేని పక్షంలో బయటకు వెళ్ల వద్దని సూచించారు. ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించారు. అలాగే అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు.

**రైతులను ముంచేస్తున్న తుఫాన్..**

అన్నదాతల పై తుఫాన్ ప్రభావం చూపుతోంది. చేతికి వచ్చిన పంటలు ఎక్కడ నాశనమవుతాయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కోతలు ముగించుకున్న ధాన్యాన్ని జాగ్రత్తగా భద్రపరచుకున్నారు. ప్రస్తుతం చాలావరకు భూముల్లో వరి కోతలు మిగిలిపోయాయి. దీంతో వర్షం కారణంగా శ్రమించి పండించుకున్న ధాన్యం చేతికి దక్కుతుందన అనే అంశం రైతన్నల్లో ఆవేదన కలిగిస్తోంది. తుఫాన్ ప్రభావం ఇంకా రెండు రోజులు ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తుండడంతో అన్నదాతలు పంటలు కాపాడేందుకు ఇబ్బందులు పడుతున్నారు.

**భద్రాచలం నుండి మారేడుమిల్లి రాకపోకలు బంద్..**

ఉదయం నుండి కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం నుండి మారేడుమిల్లి మీదుగా రాజమండ్రి వెళ్లే ఘాట్ రోడ్లో కొండ చెరియలు విరిగిపడడం, పలుచోట్ల భారీ వృక్షాలు నేలకొరకడంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అటు మీదుగా వెళ్లే వాహనాలను తాత్కాలికంగా ఆపివేసింది.





# సార్లు రాని సార్లు రాని సర్కారు దావకానకు స్పందించిన డిఎంహెచ్వో గోపాలరావు




**మంగపేట అక్టోబర్ 29 డిడి 9 వార్త**

మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది ఆరోగ్య కేంద్రాల్లోని పరిస్థితి గదిని పరిశీలించి ఆరోగ్య కేంద్రంలో డెలివరీలను నిర్వహించాలని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారినికి ఆదేశించారు ఆరోగ్య కేంద్రంలోని అన్ని గదులను పరిశీలించి సిబ్బందితో సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్లు మరియు సిబ్బంది సమయపాలన పాటించాలని మెరుగైన వైద్య సేవలు అందించాలని జాతి ఆరోగ్యం కార్యక్రమాలు లక్ష్యాలను విజయవంతం చేయాలని వైద్యాధికారులు సూపర్వైజర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి ఆరోగ్య సిబ్బందికి సూచనలు ఇస్తూ లక్ష్యాలను సాధించాలని అనంతరం వైద్యాధికారిని డాక్టర్ స్వప్నిక ఆరోగ్య కేంద్రంలో ఐ ఎల్ ఆర్ బేబీ వమర్ రిప్లై చేయాలని డిఎంహెచ్వో కి విన్నవించారు వెంటనే స్పందిస్తూ పరికరాలను రిప్లచేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా తనిఖీ ఆరోగ్య పోషకహార ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీకాంత్ జిల్లా వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ రణధీర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్వప్నిక మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు మిడ్డీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ స్టాఫ్ నర్స్ ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


DD9 వార్త
www.dd9vaartha.in
28 Oct 2025 - Page 2

సార్లు రాని సర్కారు దావఖాన..

మంగపేట అక్టోబర్ 27డీడీ 9వార్త

ఘత్వ అధికారుల పనితీరు కారణంగా వేట్ వైద్యశాలలను ఆశ్రయించిన పరిస్థితి ఃకొందని సామాన్య ప్రజలు ఆవేదన వ్యక్తం ఫ్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే అలవెన్సులు మాత్రం ఃయానికి వసూలు చేసుకుంటూ, సేవల షయంలో మాత్రం అందనంత దూరంగా ఉన్న ్య సిబ్బంది ప్రజలకు కష్టాలు తెస్తున్నారు. ఃసు గదుల్లో కనిపిస్తున్నవి ఖాళీ కుర్చీలే.. గులు ఎదురుచూస్తూ బాధపడుతున్నారు. ృతాధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి ్యలు లేవు. తద్వారా సామాన్య ప్రజలు ృందులు పడుతుండగా, ప్రభుత్వ వైద్యం పట్ల జల్లో నమ్మకం రోజురోజుకీ తగ్గిపోతోంది. అలాగే మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలు ఏదైనా ప్రమాదం జరగగానే తొందర గా హాస్పిటల్ కి తీసుకెళ్లామంటే మెరుగైన వైద్యం కోసం కనీసం 70 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది మండలంలోని ఉన్నటువంటి గవర్నమెంట్ హాస్పిటల్ లో కనీసం ఎక్స్రే కూడా లేని పరిస్థితి చిన్న ఎక్స్రే తీసుకోవడానికి కూడా ములుగు ఏరియాకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది అలా అని గ్రామాలలో పల్లెదౌఖానాలు ఏర్పాటు చేయగా అందులో పనిచేసే డాక్టర్లు కనీసం ఒక్కరోజు కూడా కానరాకుండా ఉద్యోగాలు చేస్తున్నారు పల్లె దాకాంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆశా వర్కర్లు మరియు ఏఎన్ఎంలు మాత్రమే ఉంటున్నారు పల్లె పేషెంట్లను తమదైన రీతిలో ఆశ వర్కర్లు టాబ్లెట్స్ ఇచ్చి పంపిస్తున్నారు ఇది ఇలా ఉండగా గత మూడు రోజుల క్రితం ఒక పల్లెదావకానలో 10గంటలు కావస్తున్నా కూడా ఆ దావకానకు దానికి సంబంధించిన డాక్టర్ లేకపోవడంతో డిహెచ్ డిఎంహెచ్ఓ తో విషయం చెప్పగానే తను సానుకూలంగా మాట్లాడి సరైన పద్ధతిలో డాక్టర్లు టైం కు రాకుండా ఉంటే ఎంతటి వారినైనా పై చర్యలు తీసుకుంటానని డిఎంహెచ్ఓ తెలియజేశారు మంగపేట మండలంలోని ఏరియా హాస్పిటల్ లో ఎక్స్రే మరియు స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని మంగపేట మండలంలో ఉన్నటువంటి ప్రజలు తెలియజేశారు.

# అంతర్రాష్ట్ర సరిహద్దు కేంద్రం ఏర్పాటు




**మంగపేట అక్టోబర్ 29డీడీ 9వార్త**

మండలములోని చెరుకూరు గ్రామము నందు గల అంతర్ రాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి ప్రారంభించారు. ములుగు జిల్లా కు అనుకొని ఉన్న ఛత్తీస్గఢ్ రాష్ట్రము నుండి వరి ధాన్యం మన జిల్లాలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దళారులు తెచ్చి మద్దతు ధర మరియు బోనస్ పొందకుండా మన రాష్ట్ర రైతులకు మాత్రమే లాభం చేకూరాలని అట్టి రాష్ట్రము నుండి వచ్చే ధాన్యం లారీలను జప్తు చేసి అట్టి దళారులపై చర్య తీసుకోవడం కోసం ఇట్టి తనిఖీ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బి.రాంపతి జిల్లా మేనేజర్, పౌర సరఫరాలు, షా ఫైజల్ హుస్సేనీ జిల్లా పౌరసరఫరాల అధికారి, తహసీల్దార్ మరియు డిప్యూటీ తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మంగపేట అక్టోబర్ 29 డీడీ వార్త**



అకాల వర్షాలతో రైతన్నకు తీరని నష్టం. యూరియా కొరత, రైతుబంధు ఆలస్యం సర్కారు సాయం లేక అన్నదాత అరి గోసలు పడుతుంటే అకాల వర్షాలు రైతులకు కన్నీళ్లు మిగిలిస్తున్నాయి అని లక్ష్మణ్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు.అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలోని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.చేతికొచ్చిన పంటలు నీట మునిగి, ఎన్నో ఆశలతో సాగు చేసిన పంటలు నేలపాలవుతుండటంతో రైతన్న గుండె పగిలిపోతోంది అని అన్నారు. ప్రకృతి వైపరీత్యం ఒకవైపు బాధ పెడుతుంటే, ప్రభుత్వాల నుండి సకాలంలో అందాల్సిన సహాయం అందక అన్నదాతలు అరిగోస పడుతున్నారు.రెండు తలల కత్తిలాగా వర్షాలు, ప్రభుత్వాల నిర్లక్ష్యం ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలు రైతులకు నిజంగా శాపంగా మారాయి. మొంథా. వర్షాల వల్ల పత్తి, వరి, మొక్కజొన్న, మిరప వంటి ప్రధాన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వర్షాల వలన కోతకు వచ్చిన ధాన్యం రంగు మారి పంట నేలకువాలిమొలకెత్తుతోంది. నిన్నమొన్నటి వరకు పెట్టుబడి కోసం అప్పులు చేసి, ఎరువులు, విత్తనాలు కొన్న రైతులు, పంట నష్టం తో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు.ప్రభుత్వాలు కూడా సకాలంలో రైతులకు అండగా నిలవలేకపోతున్నాయి.కీలక సమయంలో పొలాలకు అత్యవసరమైన యూరియా సరఫరాలో తీవ్ర జాప్యం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సరైన సమయంలో ఎరువులు అందక దిగుబడిపై తీవ్ర ప్రభావం పడింది అయిన రైతులు శక్తికి మించి సాగుచేసిన పంట అకాల వర్షాల వల్ల చేతికి అందేల లేకుండా పోతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు వేయకపోవడం వల్లపంట పెట్టుబడి కోసం రైతుకు అప్పులు చేసి అప్పుల పాలు అవుతున్నారు ప్రభుత్వం అందించే రైతుబంధు పథకం నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతోరైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడింది.ఈ పరిస్థితులు అన్నీ కలిసి అన్నదాతను నిండా ముంచుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వాలు వెంటనే స్పందించి, పంట నష్టాన్ని అంచనా వేసి, తక్షణమే పరిహారం ప్రకటించాలని మరియు గత పంట సీజన్ లో వడగళ్ల వాన పడి గోవిందరావుపేట ఏటూర్ నాగారం తాడువాయి మంగపేట మండలాల్లో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని ప్రకటించి ఇప్పటివరకు ఇవ్వకపోవడం అనేది ప్రభుత్వానికి సిగ్గుచేటని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని టిఆర్ఎస్ నాయకులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్ చేయడం జరిగింది.




# దమ్.. మారో.. టీం.. కు దడ పుట్టిస్తున్న ఖాకీలు పెడ్లర్లు...

- **కంజ్యుమర్లపై నిరంతర నిఘా -కౌన్సిలింగ్ లు కేసులతో గంజాకు అడ్డుకట్ట**

**కాటారం అక్టోబర్ 29 (డిడి 9 వార్త )**

సమాజాన్ని పట్టిపీడిస్తున్న గాంజా మహమ్మారిని కూకటివేళ్ల తో పెకిలి వేసేందుకు ఖాకీ లు తమ ప్రయత్నాలను సాగిస్తున్నారు. గంజాయి మత్తులో తూ లుతున్న యువతకు కౌన్సిలింగ్ లు ఇస్తూ ఆ మత్తు నుండి బయటకు తీసుకువస్తున్నారు. సాధారణమైన విధులు, శాంతి భద్రతల తో పాటు గాంజాయ్ వ్యవహారంపై ప్రత్యేక మైన దృష్టి సారిస్తూ దం..మారో టీమ్లకు దడ పుట్టిస్తున్నారు పోలీసులు.

నిరంతర నిఘా.. జిల్లాలోని మహాదేవపురం సర్కిల్ పోలీసులు గాంజాపై ప్రత్యేకమైన దృష్టి సారిస్తూ గాంజా వినియోగం అమ్మకాలు సర్కిల్ పరిధిలో లేకుండా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. మత్తు పదార్థాల కు బానిసలవుతున్న యువతను, ఆ మత్తు నుండి విముక్తులను చేసేందుకు సీఐ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందాలు నిత్యం నిఘా పెడుతున్నాయి. ప్రధానంగా మహాదేవపురం తో పాటు బ్రాహ్మణపల్లి ఎడపల్లి సూరారం అంబటిపల్లి బొమ్మపూర్ తదితర గ్రామాల సమీప అటవీ ప్రాంతాలతో పాటు జనసంచారం లేని చోట్లపై తమ నిఘాను ఉంచి అనుమానితులను అదుపులోకి తీసుకుంటూ గంజాయి వినియోగము అమ్మకాలను అదుపులోకి తెస్తున్నారు. సిగరెట్ తాగడాన్ని స్టైల్ గా భావించే టీనేజీ యువత ఆ స్టైల్ నుండి గంజాయి వినియోగం వైపు దృష్టి సారిస్తున్న క్రమంలో సర్కిల్ పరిధిలోని అనేక గ్రామాలలో టీనేజర్లతో పాటు మైనర్లు కూడా గంజా వినియోగానికి అలవాటు పడుతున్నారు. ఈ మత్తుకు బానిసలు అవుతున్న, టీనేజర్లు మైనర్లు యువతను పోలీస్ బృందాలు గుర్తిస్తూ తమ అదుపులోకి తీసుకుంటూ వారితోపాటు వారి కుటుంబ సభ్యులను కూడా పోలీస్ స్టేషన్లకు పిలిపించుకొని కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. ఖాకీలు తమ ప్రయత్నాలను ఈ విధంగానే కొనసాగిస్తే మహాదేవపురం సర్కిల్ గంజాయి రహిత ప్రాంతం గా మారుతుందనడం అతిషయోక్తి కాదు.




# చెక్కులు పంపిణీ

**మంగపేట అక్టోబర్ 29డీడీ వార్త**

సమగ్ర కుటుంబ సర్వే లో భాగంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు డేటా ఎంట్రీ చేసినందుకు గాను కలెక్టర్, ములుగు ఆదేశాల మేరకు డేటా ఎంట్రీ కంప్యూటరైజేషన్ చేసిన ఖర్చులు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బి. భద్రు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మంగపేట చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగినది. కావున తమరికి సమాచార నిమిత్తం సమర్పించెనైనది.

# ప్రభుత్వ ఉద్యోగుల జి.పి.ఎఫ్ మరియు టీఎస్ జీఎల్ ఐ మినహాయింపు



- **టీపీటీఎఫ్ ఏటూరు నాగారం జోనల్ కన్వీనర్.. గుగులోత్ రాందేవ్.**

**మంగపేట అక్టోబర్ 29డీడీ9వార్త**

ప్రతి నెల ఉద్యోగులు ఉపాధ్యాయులు జీపీ ఫ్ మరి యు టీఎస్ జీఎల్ ఐ లో జమచేసుకుంటున్నటువంటి రూపాయలు వారి అకౌంట్లో జమ చెయ్యాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఏటూరునాగారం జోనల్ కన్వీనర్ గుగులోత్ రాందేవ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాలామంది ఉద్యోగ ఉపాధ్యాయుల అకౌంట్లో జమ కాక చాలా మంది ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఐఎఫ్ ఎమ్ఎస్ లోనే కట్ చేయబడుతున్నవి. కానీ వాటిని జమ చేసుకోవాలంటే ఉపాధ్యాయులు డి డి ఓ దగ్గరికి జెడ్పి ఆఫీసర్ల దగ్గరికి టోకెన్ నెంబర్లు అంటూ పదే పదే తిరగవలసి వస్తుంది..కావున ప్రభుత్వ ఉద్యోగులు దాచి పెట్టుకున్నటువంటి సొమ్మును అకౌంట్లో జమ చేయవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులదే అన్నారు.ఇప్పటికైనా ఉద్యోగుల ఖాతాలలో జమచేయ్యాలన్నారు. లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చెపాడుతాము అన్నారు.

# ప్రజలు అప్రమత్తం గా ఉండాలి

- **కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి అక్టోబర్ 29 (డి డి 9 వార్త)**



జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, భూపాలపల్లి మరియు మహదేవ్‌పూర్ - 1, 2 డివిజన్‌ల ఇరిగేషన్ అధికారులు, వ్యవసాయ శాఖ, జిల్లా వైద్యాధికారి, ఆసుపత్రుల సమన్వయ అధికారి, విద్యుత్, విద్యా, ప్రణాళిక, సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, నదులు-వాగుల్లో పెరుగుతున్న ప్రవాహాల దృష్ట్యా అత్యవసర చర్యలు, సహాయక చర్యలు, ప్రమాద నివారణ చర్యలపై సూచనలు జారీ చేశారు.

జిల్లాలోని వాగులు, వంతెనలు, లోతట్టు ప్రాంతాలు, ప్రమాద సూచన కేంద్రాలపై నిరంతర నిఘా పెట్టాలని ఆదేశించారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు, పునరావాస ఏర్పాట్లు చేయాలని సూచించారు.

వాతావరణ శాఖ హెచ్చరికలను వెంటనే రైతులకు, ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అత్యవసర సేవల సిబ్బంది 24×7 అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్, రోడ్లు, త్రాగునీరు, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

రానున్న రెండు రోజులు మొంథా తుఫాను ప్రభావంతో భారీవర్షాలు కురిసే అవకాశముండడంతో ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ గారు సూచించారు.

ఇంటి నుండి చాలా అవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని, పొంగుతున్న వాగులు, నదులు, చెరువులను దర్శించడానికి వెళ్లొద్దని సూచించారు. చెరువుల బండల పరిరక్షణకు స్థానిక శాఖలు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారులపై నీరు ప్రవహించే ప్రాంతాల్లో బారికేడింగ్ ఏర్పాటు చేసి రాకపోకలు నియంత్రించాలని, శిథిలావస్థలో ఉన్న పాఠశాలలు, భవనాలలోని ప్రజలు, విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్య, వైద్య, ప్రణాళిక, వ్యవసాయ, సంక్షేమ శాఖల అధికారులు, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలు..

- **బీఆర్ఎస్ పాలనను ప్రజలేప్పుడో బొంద పెట్టారు**
- **మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్**

**మణుగూరు, అక్టోబర్ 29, డిడి9 వార్త :**



పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ మండిపడ్డారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి పుట్టినరోజు వేడుకలలో ప్రజలు బ్రహ్మరథం పట్టి పెద్ద ఎత్తున పాల్గొనటం చూసి బీఆర్ఎస్ నాయకత్వానికి మతిభ్రమించి అవాకులు, చవాకులు పేలుతున్నారని విమర్శించారు. పొంగులేటిని విమర్శించే స్థాయి, అర్హత బీఆర్ఎస్ నాయకులు కుర్రీ నాగేశ్వరరావుకు లేదని ఎద్దేవా చేశారు. గతంలో రేగా కాంతారావు పై అనేక ప్రగల్భాలు పలికి ఇప్పుడు పార్టీలు మారి ఊసరవెల్లి లా రంగులు మార్చి పొంగులేటి, పాయం పై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. ఆయన గతాన్ని మొత్తాన్ని మర్చిపోయారన్నారు. ఆయన మాట్లాడిన ప్రతి మాటకు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. పొంగులేటిది ప్రజాబలం అని స్పష్టం చేశారు. అభివృద్ధి ప్రదాతల పై బీఆర్ఎస్ అనవసరపు విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. విమర్శలు మాని, అభివృద్ధిని కళ్ళతో చూడాలని హితవు పలికారు. గత పది సంవత్సరాలు మీరు అధికారంలో ఉండి చేయని పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పార్టీ అధికారంలోకి వచ్చిన 20 నెలలో చేసి చూపిస్తున్నాడన్నారు. గత ఎమ్మెల్యే అభివృద్ధి పనులను శిలాఫలకాలకే పరిమితం చేస్తే ప్రస్తుత ఎమ్మెల్యే కోట్లది ప్రత్యేక నిధులను తీసుకువచ్చి పనులు చేపించి ప్రారంభించారని తెలిపారు. నియోజకవర్గంలో గత ఎమ్మెల్యే అవినీతి, అరాచక పాలన, భూకబ్జాలు భరించలేక ప్రజలు అల్లాడి, బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి, అధిక మెజార్టీతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను గెలిపించారన్న సంగతిని బీఆర్ఎస్ నాయకులు గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. ఓడిన గెలిచిన అను నిత్యం ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ, ప్రజలతో మామేకమై ఉంటూ పార్టీలకతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో ముందుకు నడిపిస్తున్న నాయకుడు పాయం వెంకటేశ్వర్లు అని గుర్తు చేశారు. ఈ సమావేశంలో టౌన్ అధ్యక్షులు బోనగిరి శివసైదులు, శివాలయం ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు, టీవీ సుబ్బారెడ్డి, ఎనిక దినేష్, నాగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్‌లో అన్నసత్ర నిర్మాణానికి శంకుస్థాపన

**నిజామాబాద్ జిల్లా బోధన్, అక్టోబర్ 29(డిడి9 వార్త) :**

బోధన్ పట్టణంలో సేవా కార్యక్రమాలకు నాంది పలుకుతూ శ్రీ మారుతి మందిరం వెనుక భాగంలో నిర్మించతలపెట్టిన అన్నసత్రం భవన నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ అన్నసత్రం నిర్మాణానికి దాతలుగా పట్టణానికి చెందిన నరసింహారావు - విజయలక్ష్మి దంపతులు ముందుకొచ్చి, తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ఉదారంగా సహకారం అందించారు. ఆలయ అర్చకులు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు వైభవంగా జరిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న దాతలకు, ప్రముఖులకు, ప్రజలందరికీ నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భక్తులందరికీ అన్నసమారాధన అందించడానికి ఈ అన్నసత్రం ఉపయుక్తంగా ఉంటుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ శంకుస్థాపన వేడుకలో విడిసి చైర్మన్ గంగాధరరావు పట్వారి, ఆలయ కమిటీ అధ్యక్షులు గుండి శంకర్, జిల్లా సహాయక కమిషనర్ విజయ రామారావు, ఆలయ కార్యనిర్వాహక అధికారి నాయకం రాములు, ఏకచక్ర తిరంగా సమితి అధ్యక్షులు మహేశ్ రెడ్డి, గోశాల కమిటీ అధ్యక్షులు నేపాల్ పురోహిత్, బిజెపి పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్, మాజీ కౌన్సిలర్లు విను,



బీర్కూరుబుజ్జి, ఎం.ఎల్. గంగారం, ప్రదీప్ గుప్తా, దామోదర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, చిన్న విను, విడిసి కమిటీ సభ్యులు సంగ్రామ్, ఆర్యసమాజ ప్రతినిధులు పాల్గొన్నారు.





# ఎడపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**నిజామాబాద్ జిల్లా బోధన్, అక్టోబర్ 29(డిడి9 వార్త) :**

లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి సహకారంతో ఎడపల్లిలో బుధవారం ఉచిత కంటి, డయాబెటిక్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యుడు అజయ్ 85 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 25 మందికి మోతీ బిందు సమస్య ఉన్నట్లు గుర్తించారు. వీరిని ఉచిత కన్ను శస్త్ర చికిత్సల నిమిత్తం బోధన్ లయన్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి అధ్యక్షురాలు పుష్పలత, కార్యదర్శి మెర్సీ, కోశాధికారి శంకర్, కోఆర్డినేటర్ సూర్య నారాయణ, గంగారెడ్డి, కాశీనాథ్, ప్రకాష్, మనోజ్, పీఆర్వో రాకేష్ వర్మ, గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగరాజ్ గౌడ్, దత్తు, హన్మంథ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కల్దుర్కి సొసైటీలో సోయాబీన్ కొనుగోలు కేంద్రం ప్రారంభ

**నిజామాబాద్ జిల్లా బోధన్, అక్టోబర్ 29(డిడి9 వార్త) :**



బోధన్ మండలం కల్దుర్కి సొసైటీలో రైతులకు ఊరట లభించింది. నాఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెఫెడ్ ఎండీ మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం సోయాబీన్‌కు మద్దతు ధరను క్వింటాల్‌కు ₹5328గా ప్రకటించిందని, రైతులు తమ పంటకు సరైన ధర పొందాలంటే, నాణ్యమైన సోయాబీన్ను మాత్రమే కొనుగోలు కేంద్రానికి సరఫరా చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రం అందుబాటులోకి రావడంతో, దళారుల బెడద లేకుండా నేరుగా మద్దతు ధరకే పంట అమ్ముకునే అవకాశం ఏర్పడిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి గంగా శంకర్, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ మహేష్‌కుమార్, బోధన్ తహసీల్దార్ విట్టల్, ఏఎంసీ చైర్మన్ చీల శంకర్, డి. నాగేశ్వరరావు, గింజూపల్లి శరత్, సహకార సంఘ పరిధిలోని గ్రామాల రైతులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

- **జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా గోరింట్ల**

**చర్ల, అక్టోబర్ 29 (డిడి 9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కమిటీ రి.నం. 500/82 యొక్క నూతన కమిటీ ఎన్నిక శేషగిరి భవన్, కొత్తగూడెం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ కొమరవెల్లి రవీందర్, జిల్లా నాయి బ్రాహ్మణులందరి సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా ఇతర పుర ప్రముఖులు, బిసి సంక్షేమ సంఘం ప్రతినిధులు హాజరయ్యారు.నూతన కమిటీ ఎన్నికలో భాగంగా జిల్లా అధ్యక్షులుగా తూముల సదానందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా రాచకొండ నాగేశ్వరరావు 2012 నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సేవలు అందించిన గోరింట్ల వెంకటేశ్వర రావు(చర్ల) ను వర్కింగ్ ప్రెసిడెంటుగా, గౌరవఅధ్యక్షులుగా తూముల శ్రీనివాస్, మల్లెల నరసింహా రావు, ఇతర సభ్యులు వివిధ హోదాలలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ అందరు ఐకమత్యంతో ఉండాలని, నిస్వార్థంగా పనిచేసే సామాజికవర్గం నాయి బ్రాహ్మణులని అన్నారు. నాయి బ్రాహ్మణులందరీ సంక్షేమం దృష్ట్యా ధన్వంతరి నాయిబ్రాహ్మణ సేవా సంఘం సంక్షేమ భవనం కొరకు తన స్వంత నిధుల నుండి ఇరవైఐదు లక్షలు మంజూరు చేశానని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులందరికీ ఫెడరేషన్ ఏర్పాటు కోసం అసెంబ్లీలో మాట్లాడాలని, ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ని నాయి బ్రాహ్మణులందరీ తరుపున కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి పెద్దఎత్తున నాయి బ్రాహ్మణులు హాజరయ్యారు.



# ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి



**మణుగూరు, అక్టోబర్ 29, డిడి9 వార్త**

కుటుంబ కలహాల నేపథ్యంలో మద్యానికి బానిసైన ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని ముత్యాలమ్మనగర్ పంచాయతీలో బుధవారం చోటు చేసుకుంది. ప్రాథమిక విచారణ ప్రకారం మాలెం శ్రీనివాస్ (40) రోజుకూలి. మద్యానికి బానిసై తరచూ భార్య దుర్గాదేవిని వేధిస్తుండటంతో ఆరు నెలల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. మద్యానికి మరింత బానిసైన శ్రీనివాస్ ఇద్దరు పిల్లలను హాస్టల్లో చేర్పించాడు. క్షణికావేశంలో ఈ నెల 28న తలుపులు గడియ పెట్టుకుని ఇంట్లోని ఫ్యాన్ పైప్ కి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికుల సమాచారం మేరకు విషయం తెలుసుకుని సంఘటనా స్థలాన్ని పరిశీలించగా, ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడన్నారు. భార్య దుర్గాదేవి ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రావణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం: భద్రాచలంలో మెగా రక్తదాన శిబిరం

**భద్రాచలం, అక్టోబర్ 29, డిడి9 వార్త**





పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు భద్రాచలం డివిజన్ పోలీస్ శాఖ ప్రకటించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని భద్రాచలం పట్టణ సిఐ ఎం నాగరాజు మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు.ఈ రక్తదాన శిబిరం అక్టోబర్ 31, శుక్రవారం నాడు భద్రాచలం పట్టణంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందని తెలిపారు. "రక్తదానం అనేది ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మను ప్రసాదిస్తుంది," అని సిఐ నాగరాజు పేర్కొన్నారు. అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి రక్తదానమేనని ఆయన అన్నారు. ఈ శిబిరంలో యువత, విద్యార్థులు, మరియు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, ఈ మానవతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు .



# సీసీ రోడ్డు మంజూరు చేయాలి

- **గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేసిన సీపీఎం నాయకులు**
- **'రోడ్డు లేక 80 కుటుంబాలకు ఇక్కట్లు, విద్యార్థులు చదువుకు దూరం'**

**దుమ్ముగూడెం, అక్టోబర్ 29 (డిడి9 వార్త):**

జెడ్ వీరభద్రపురం నుండి కొమరంవారి గుంపు వరకు తక్షణమే సీసీ రోడ్డును మంజూరు చేయాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం సమర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొమరం చంటి నాయకత్వంలో పార్టీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కొమరం చంటి మాట్లాడుతూ, జెడ్ వీరభద్రపురంలోని తెల్లం రాంబాబు ఇంటి నుండి కొమరం వీరయ్య ఇంటి వరకు సుమారు 1500 మీటర్ల పొడవున సీసీ రోడ్డును నిర్మించాలని కోరారు. ఈ రోడ్డు మార్గంలో రెండు కలవర్టులు కూడా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ రోడ్డు సౌకర్యం కల్పిస్తే దాదాపు 80 కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతిరోజు నిత్యం రైతులు ఈ రోడ్డు మార్గంలో ప్రయాణించడానికి పడుతున్న ఇబ్బందులను ఆయన వివరించారు. ముఖ్యంగా రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడం వల్ల కొమరంవారి గుంపు, కనితివారి గుంపుకు సంబంధించిన విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి సీసీ రోడ్డు మంజూరుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, పంచాయతీ మొత్తం పరిధిలో బ్లీచింగ్ పౌడర్ జల్లించి, వీధి లైట్లు అన్నీ వెలిగే విధంగా చూడాలని పంచాయతీ కార్యదర్శిని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, నరసింహా రావు, భద్రమ్మ, గంగమ్మ, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం వికటించి పసికందు మృతి

- **డాక్టర్ అవగాహన రాహిత్యమే ఇందుకు కారణం**
- **విచారణ జరిపించి హాస్పటల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్కను, జిల్లా కలెక్టర్ను కోరుతున్న బాధితులు**
- **ఇటువంటి అర్హత లేని వైద్యులను ఏజెన్సీలో అనుమతించవద్దని బాధితుల వేడుకోలు**

**ఏటూరు నాగారం,అక్టోబర్ 29 (డిడి 9 వార్త)**

సరైన వైద్యం అందక పసికందు మృతి చెందిన ఘటన ములుగు ఏజెన్సీలో చోటు చేసుకుంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన పసికందు మృతి ఏటూరునాగారం వైజంక్షన్ వద్దనున్న తేజ పిల్లల హస్పిటల్ లో జరిగింది. మండల కేంద్రానికి చెందిన కొండాయి సంతోష్, రమాదేవి దంపతులు రెక్కాడితేకాని డొక్కాడని కుటుంబం వారి మూడు నెలల పసికందుకు ఆరోగ్యం బాగ లేదని తేజ అసుపత్రికి తీసుకెళితే వైద్యుడు రవితేజ సరైన వైద్యం అందించకపోవడంతో తమ పాప చనిపోయిందని ఆ తల్లిదండ్రులు కన్నీటి పర్యాంతమయ్యారు.

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన కొండాయి సంతోష్, రమాదేవి దంపతుల మూడు నెలల పసిపాపకు ఆరోగ్యం బాగలేకపోవడంతో మండల కేంద్రంలోని వైజంక్షన్ వద్దనున్న తేజ పిల్లల ఆసుపత్రికి తీసుకెళ్ళారు. ఆసుపత్రి వైద్యుడు రవితేజ పరీక్షించి పాపకు జలబు ఉందని మందులు రాశాడు. పాప బాగుందని చెప్పడంతో ఇంటికి వెళ్ళాము. రాత్రి తొమ్మిది గంటల సమయం పాపకు మూత్ర విసర్జన సమస్యతో తిరిగి డాక్టర్ ను సంప్రదించగా ఎం కాలేదు అంటూ అడ్మిట్ చేసుకుని పరిక్షిస్తూ ముక్కులో డ్రాప్స్ పోయడంతో పాప పూర్తిగా స్పృహలో లేకుండా పోయింది. దీంతో పాప చనిపోయిందని మాకు అర్థమైంది గంట రెండు గంటల పాటు సమయం తీసుకుని పాపను రెఫర్ చేయాలి సంతకం చేయి అంటూ బలవంతంగా చేయించి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి పాప చనిపోయిందని నిర్ధాయించారు. దీంతో దిక్కు తోచని ఆ దంపంతులు పాప మృతదేహాన్ని తీసుకెళ్ళి దహన సంస్కరనాలు చేసుకున్నారు. జరిగిన ఘటన పై ప్రైవేటు ఆసుపత్రి వైద్యుడు రవితేజను మా హెచ్బిఎన్ చానల్ చైర్మన్ హబీబ్ ఖాన్ వివరణ కోరగా పసికందు మృతికి తన వైద్యానికి ఎలాంటి సంబంధం లేదని పొంతన లేని మాటాలతో దాటేశారు. దీంతో బాదిత దంపతులకు జరిగిన ఘటన పై స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, జిల్లా వైద్యాధికారి గోపాల్ రావులు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని వేడుకొంటున్నారు. కాగ బాదితులకు సరైన అవగాహన లేని కారణంగా న్యాయం కోసం ఎక్కడికి వెళ్ళాలో తెలియక మృతి చెందిన తమ పసికందును గుర్తు చేసుకుంటూ ఇంటివద్దే మనోరోధన చెందుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రైవేటు ఆసుపత్రులలోని వైద్యులకు కౌన్సింగ్ లు ఇవ్వాలని అర్హత లేని వైద్యుల పై చర్యలు తీసుకుని ఆసుపత్రులు సీజ్ చేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# యంచ గ్రామంలో 9వ అఖండ హరినామ సప్తహం ప్రారంభం

**నిజామాబాద్ జిల్లా బోధన్, అక్టోబర్ 29(డిడి9 వార్త) :**

నవీపేట్ యంచ గ్రామంలోని శ్రీ విఠలేశ్వర ఆలయంలో బుధవారం అఖండ హరినామ సప్తహ కార్యక్రమం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ప్రజల లోకకళ్యాణం, సుఖ సంతోషాలు, ఐశ్వర్యం కోసం ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ సప్తహ, ఈ ఏడాది 9వసారి జరుగుతోంది. ఏడు రోజుల పాటు నిరంతరాయంగా ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో నిరంతర హరినామ సంకీర్తనలతో పాటు భజనలు, కీర్తనలు, పండితుల ప్రవచనాలు, మరియు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి సంబంధించి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సప్తహం కార్తీక పౌర్ణమి నాడు ముగియనుంది.



# పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శిగా తోటమల్ల సురేష్ బాబు నియామకం

- **భద్రాచలం పట్టణానికి చెందిన సురేష్ బాబుకు అరుదైన గౌరవం**

**భద్రాచలం, అక్టోబర్ 29 (డిడి9 వార్త):**

ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణా రాష్ట్ర కార్యదర్శిగా భద్రాచలం పట్టణానికి చెందిన తోటమల్ల సురేష్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు పుల్గమ్ దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్ బుధవారం నియామకపు ఉత్తర్వులు విడుదల చేశారు.



**27 ఏళ్లుగా సంఘ సేవ:**

సురేష్ బాబు 1998లో ఉపాధ్యాయుడిగా నియామకమైనప్పటి నుండి గత 27 సంవత్సరాలుగా పీఆర్టీయూ సంఘంలో క్రియాశీల కార్యకర్తగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన చెర్ల మండలం తేగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూలు అసిస్టెంటు (ఫిజికల్ సైన్స్) టీచర్‌గా పనిచేస్తున్నారు.

**సంఘం అభివృద్ధికి కృషి**

ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ, తనపై నమ్మకముంచి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు హర్షం వ్యక్తం చేశారు. సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనను ఈ పదవికి నియమించిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుల్గమ్ దామోదర్ రెడ్డి, సుంకరి బిక్షంగౌడ్ గార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

**హర్షం వ్యక్తం చేసిన నాయకులు:**

రాష్ట్ర కార్యదర్శిగా సురేష్ బాబు నియామకం పట్ల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధనికొండ శ్రీనివాస రావు, కె.వి. రమణ, రాష్ట్ర నాయకులు బత్తుల శ్రీను, సిహెచ్. వేణు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. నరసయ్య, ప్రభాకర్, చెర్ల మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఎస్ఎస్ రవికుమార్, వీరభద్రం, భద్రాచలం మండల అధ్యక్ష, కార్యదర్శులు బి. కృష్ణ, టి. రామకృష్ణలు హర్షం వ్యక్తం చేశారు.

# ఎల్ఐసీకి రూ. 10 లక్షల టోకరా

- **నకిలీ ధ్రువపత్రాలతో మోసం!**
- **భద్రాచలంలో నలుగురు అరెస్ట్**
- **ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ వెల్లడి**
- **ముగ్గురు కీలక నిందితులతో పాటు ఎల్ఐసీ ఏజెంట్ అరెస్ట్**

**భద్రాచలం, అక్టోబర్ 29, (డిడి9 వార్త):**




నకిలీ మరణ ధ్రువపత్రాలను సృష్టించి, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (LIC) నుండి రూ. 10 లక్షలు అక్రమంగా పొంది మోసానికి పాల్పడిన కేసును భద్రాచలం పట్టణ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితులు సహా నలుగురిని అరెస్టు చేసినట్లు ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ వివరాలు వెల్లడించారు.

**కేసు వివరాలు:**

భూక్యా శ్రీ రాములు (42 సం:, తండ్రి: భాష్యా), భాస్కర్ నగర్, సారపాక వాసి మరణించినట్లుగా నకిలీ మరణ ధ్రువపత్రాన్ని ఉపయోగించి, భద్రాచలం LIC కార్యాలయం నుండి రూ. 10 లక్షలు మోసపూరితంగా పొందారు. ఈ డబ్బును నిందితులు వాటాలుగా పంచుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

**అరెస్ట్ అయిన నిందితుల వివరాలు:**

పట్టణ సీఐ శ్రీ M. నాగరాజు నేతృత్వంలోని పోలీస్ బృందం బుధవారం నలుగురు నిందితులను అరెస్ట్ చేసింది. వీరిలో ముగ్గురు కీలక సూత్రధారులు కాగా, ఒకరు ఎల్ఐసీ ఏజెంట్ కావడం గమనార్హం.

భూక్యా రాధ (40 సం:, భర్త: శ్రీ రాములు) భాస్కర్ నగర్, సారపాక.

భూక్యా శ్రీ రాములు (42 సం:, తండ్రి: బాషయ్య) ఈయనే చనిపోయినట్లు నకిలీ పత్రం సృష్టించారు. భాస్కర్ నగర్, సారపాక.

భూక్యా లక్ష్మా @ లక్ష్మన్ (47 సం:, తండ్రి: లేట్ రాములు) వ్యాపారం, భాస్కర్ నగర్, సారపాక.

షేక్ యాకుబ్ పాషా (50 సం:, తండ్రి: లేట్ సర్వరాజ్ అలీ) ఎల్ఐసీ ఏజెంట్ , నాగినేనిప్రోలు రెడ్డిపాలెం.

పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులను కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

**పరారీలో ఉన్న నిందితుల కోస.**

**గాలింపు చర్యలు-**

ఈ మోసంలో ప్రమేయం ఉన్నట్లు అనుమానిస్తున్న రాయల దుర్గా రావుతో పాటు మరికొంత మంది నిందితుల కోసం పోలీస్ బృందాలు గాలింపు చర్యలను కొనసాగిస్తున్నాయని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తెలిపారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన పట్టణ సీఐ శ్రీ M. నాగరాజు మరియు పోలీస్ బృందాన్ని ఏఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# తుఫాను ప్రభావం తీవ్రంగా ఉంది మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **ఏటూరు నాగారం టిడిపి పార్టీ మండల అధ్యక్షులు చిలువేరు అన్నమయ్య**

**ఏటూరు నాగారం ,అక్టోబర్ 29 (డిడి 9 వార్త)**

రెండు తెలుగు రాష్ట్రాలలో మెంథా తుఫాన్ ప్రభావం కొనసాగుతోంది . జనజీవనం స్తంభించి, ప్రజా రవాణా ఇబ్బందికరంగా మారిన నేపథ్యంలో ములుగు జిల్లాలో కూడా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణ శాఖ అధికారులు అలెర్ట్ జారీ చేశారు. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండగలరు వరద ప్రభావిత లోతట్టు ప్రాంతాల్లో నివసించేవారు అవసరమైతేనే తప్ప బయటికి రావొద్దని చిలువేరు అన్నమయ్య అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారు ప్రమాదాన్ని గ్రహించి ముందుగానే పునరావాస కేంద్రాలకు వెళ్లగలరనీ, స్థానిక మత్స్యకారులు ఈ పరిస్థితులలో చేపల వేటకువెళ్లరాదు ,బలమైన ఈదురు గాలులు వేస్తున్నాయని ప్రజలెవరు అత్యవసరం అయితే తప్ప బయటకి వెళ్ళరాదనీ విజ్ఞప్తి చేశారు. విద్యుత్ వైర్లు తెగినట్లయితే వాటికి దూరంగా ఉండాలనీవిద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలి ఇంట్లో ఉన్న ప్రధాన విద్యుత్తును స్విచ్ లు ఆఫ్ చేసి పెట్టుకోవాలని, దెబ్బతిన్న రోడ్లలో వంతెన మీద ప్రయాణించడం ప్రమాదకరం కాబట్టి ప్రయాణాలు చేయకూడదు అని ఏటూరు నాగారం తెలుగుదేశం పార్టీ మండల మండల అధ్యక్షులు చిలువేరు అన్నమయ్య ప్రజలను కోరారు. తుఫాను ప్రభావం మరో 3 రోజులు ఉండే అవకాశం ఉందని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

